జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
శుక్రవారం | 28 | ఆగస్టు | 2026 ◆ పేజీలు : 7



# వైరా మున్సిపాలిటీ లో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపర్చాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- రోడ్లు, విద్యుత్ దీపాలు,త్రాగునీరు, పారిశుద్ధ్యం, పౌర సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలి
- పన్నుల వసూళ్లు 100%శాతం పూర్తి చేయాలి
- పురపాలకం లో స్వంత ఆదాయం పై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- వైరా పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం, పురపాలక ఆర్థిక స్థితిగతులపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



2 లో ...

- స్కిల్డ్, టెక్నికల్ ఎడ్యుకేషన్ తో మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- గోపాలపురంలో రూ.30 లక్షలతో నిర్మించే పాఠశాల భవన పనులకు శంకు స్థాపన
- మహిళలందరికీ ముందస్తుగా రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి



# ప్రభుత్వ విద్య, వైద్య రంగాల బలోపేతానికి పెద్ద పీట

**తిరుమలాయపాలెం, ప్రజాజ్యోతి ఆగస్టు 27:** ప్రభుత్వ విద్య, వైద్య రంగాల బలోపేతానికి, మెరుగైన సౌకర్యాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం ఎర్రగడ్డ గ్రామపంచాయతీ పరిధిలోని గోపాలపురం గ్రామంలో రూ. 30 లక్షల నిధులతో చేపట్టిన ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ దివాకర. టీఎస్ తో కలిసి ప్రసంగించారు.

>> **గత పాలకులు విస్మరించారు.. మేం చిత్తశుద్ధితో చేస్తున్నాం..**

గతంలో పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని.. ప్రజల దీవెనలతో వచ్చిన ఈ ప్రజా ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గడిచిన రెండున్నర ఏళ్లలో ఎంతో చిత్తశుద్ధితో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళుతున్నా మన్నారు. పాలేరు నియోజకవర్గమే కాదు, రాష్ట్రవ్యాప్తంగా మన ప్రభుత్వం గత పాలకుల కంటే విద్య, వైద్య రంగాలకు రెండు మూడు రెట్లు అధికంగా నిధులు వెచ్చించిందని చెప్పారు. పేదవాడి పై ఆర్థిక భారం పడకుండా నూతనంగా ప్రభుత్వ హాస్పిటళ్లు నిర్మిస్తూ, వైద్యులు, వైద్య సిబ్బందిని నియమిస్తూ అవసరమైన అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుతున్నామన్నారు.

>> **స్కిల్డ్ యూనివర్సిటీ తో మెరుగైన ఉద్యోగ అవకాశాలు**

సాంకేతిక విద్య బలోపేతానికి స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ని ఏర్పాటు చేసి దాని ద్వారా టెక్నికల్ ఎడ్యుకేషన్ అంశాలపై శిక్షణ

మిగతా 2 లో...

# పరిశ్రమల అనుమతుల్లో ఎలాంటి జాప్యం ఉండొద్దు



- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- అనుమతుల ప్రక్రియలో సాంకేతిక సమస్యలను సమన్వయంతో పరిష్కరించాలి
- తిరస్కరించిన దరఖాస్తులకు స్పష్టమైన కారణాలు ఉండాలి
- రూ. 2.58 కోట్ల పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఆమోదం
- టీజీ ఐపాస్ జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించిన అనుమతుల మంజూరులో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి టీజీ ఐ-పాస్ సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులతో కలిసి పరిశ్రమల స్థాపనకు సంబంధించిన దరఖాస్తులు, అనుమతుల మంజూరు, పారిశ్రామిక ప్రోత్సాహకాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులను నిర్ణీత గడువు లోగా మంజూరు చేయాలని, అనుమతుల ప్రక్రియలో

మిగతా 2 లో...

# రైతుల ప్రాణాలతో విద్యుత్ శాఖ చెలగాటం..!!



- కిందికి వేలాడుతున్న తీగలతో పొంచి ఉన్న ముప్పు..
- గతంలో దూకిటెద్దులు మృత్యువాత..
- అవగాహన కల్పించాల్సిన అధికారులే ఉదాసీనం.. రైతుల్లో ఆందోళన

3 లో ...

# ఖమ్మం గడ్డపై ఉద్యోగుల మహాగర్జన

- జోరు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తరలివచ్చిన అశేష ఉద్యోగులు
- 5,000 మంది ఉద్యోగుల ఐక్య నినాదంతో విజయవంతమైన టీజీ ఇజేఏసీ మహాధర్నా
- ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పణ



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** ఉద్యోగుల న్యాయమైన హక్కులు, ఆర్థిక, సర్వీస్ ప్రయోజనాల సాధన కోసం తెలంగాణ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ, ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఐ డి ఓ సి కార్యాలయం ఎదుట భారీ మహాధర్నానిర్వహించారు.ఉదయం 10 గంటలకు ప్రారంభమైన మహాధర్నా మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగింది.ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వివిధ ఉద్యోగ,ఉపాధ్యాయ, గెజిటెడ్ అధికారులు, పెన్షనర్లు,కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగ సంఘాలకు చెందిన సుమారు 5,000 మంది ఉద్యోగులు భారీగా హాజరై తమ ఐక్యతను, సంఘటిత శక్తిని చాటారు. ఉదయం నుంచి కురిసిన భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలిరావడం, ఉద్యోగుల సమస్యల పట్ల ఉన్న ఆవేదనకు, ఐక్యతకు

మిగతా 3 లో...

# ప్రభుత్వ విద్య, వైద్య రంగాల బలోపేతానికి పెద్ద పీట



(మొదటి పేజీ తరువాయి...)

కార్యక్రమాలతో నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంపొందిస్తామని ప్రకటించారు.

### » ఆడబిడ్డలకు 63 వేల కోట్ల వడ్డీ లేని రుణాలిచ్చాం..

వడ్డీ లేని రుణాలిచ్చి..క్షేత్ర స్థాయిలో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు గడిచిన రెండున్నరేళ్లలో రూ. 63 వేలకోట్ల రుణాలు ఇప్పించినట్లు వివరించారు. అలాగే..రైతుల విషయంలో ఈ ప్రభుత్వం తొలినుంచీ రైతు పక్షపాత ప్రభుత్వమని ప్రకటించారు.

### » నాలుగో విడత కూడా ఇందిరమ్మ ఇళ్లిస్తాం.. అర్హులంతా పింఛన్లకు అప్లై చేసుకోండి

ఇచ్చిన మాట ప్రకారం సన్నబియ్యం ఇచ్చామని, రేషన్ కార్డులు మంజూరు చేశామని, ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడత కూడా ఇచ్చామని, పేదవాడికి సొంతిల్లు ఉండాలనే లక్ష్యంతో మూడో, నాలుగో విడత కూడా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని ప్రకటించారు. అర్హులంతా 31వ తేదీ నాటికి పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని, త్వరలోనే కొత్త పింఛన్లు ఇవ్వబోతున్నామని అన్నారు. పేదవారికి మౌలికంగా ఏమవసరమో వాటన్నింటినీ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో వడివడిగా వారి గుమ్మం ముందుకే చేరవేస్తున్నామని అని చెప్పేందుకు సంతోషిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా.. కార్యక్రమానికి హాజరైన మహిళలకు, పాలేరు నియోజకవర్గ, రాష్ట్ర ఆడబిడ్డలందరికీ ముందస్తుగా రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో.పిఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ యుగంధర్ రావు, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, ఎంపీడీవో సిలార్ సాహెబ్, తహశీల్దార్ విల్సన్, ఎంఈఓ నుకారపు బాబు కాంప్లెక్స్ హెచ్ఎం విజయ కుమారి పాఠశాల హెచ్ఎం ఇందిరా ఎర్రగడ్డ గ్రామ పంచాయతీ సర్పంచ్ నల్లమల్ల కీర్తి నీరణ్ కుమార్, పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ కోక్కిరేణి సర్పంచ్ కర్నాటి రాజేంద్రప్రసాద్ మాజీ సర్పంచ్ గడ్డి కొప్పుల రాజు బోడ మంగీలాల్ మాజీ జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నల్లమల్ల ప్రతాప్ జడల నగేష్‌గౌడ్ రేపాకుల శివలింగం దుబాకుల పిచ్చయ్య గద్దల సుధాకర్ గద్దల నరసింహారావు బానోత్ సిమ్లా నాయక్ భానోత్ అనిల్ నల్లబెల్లి లింగన్న ఉన్నం రామయ్య ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణ గ్రామ సభలు



**నేలకొండపల్లి, ఆగస్టు 27 ప్రజా జ్యోతి:** మండలం లోని వివిధ గ్రామాలలో గురువారం ఓటరు జాబితా ప్రత్యేక సవరణ గ్రామ సభలు నిర్వహించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గ్రామ సభలను చేపట్టారు. పంచాయతీ కార్యాలయాలలో నిర్వహించిన గ్రామ సభలకు పంచాయతీ కార్యదర్శు లు అధ్యక్షత వహించారు. ఆయా పోలింగ్ కేంద్రాల వారీగా బూత్ లెవల్ ఆఫీసర్స్ పంచాయతీ ఓటర్ల జాబితా ను చదివి వినిపించారు. అప్పలనరసింహాపురం, చెరువు మాధారం, నాచేపల్లి తదితర గ్రామాలలో గ్రామ సభల ను నిర్వహించారు. ఓటర్లు పలు సందేహాలను బీఎల్ వో లను అడిగి తెలుసుకున్నారు. పలు గ్రామ ప్రభలను నేలకొండపల్లి తహశీల్దార్ పి.రాంప్రసాద్ పర్యవేక్షించారు. ఆయన వెంట డిప్యూటీ తహశీల్దార్ కనకం నరసింహారావు, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం . మధుసూధన్రావు తదితరులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీ లో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపర్చాలి



**వైరా, ప్రజాజ్యోతి** వైరా మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్యం, రోడ్లు, విద్యుత్, త్రాగునీరు, పౌర సేవల మెరుగుదలకు ప్రత్యేక చొరవ చూపాలని, పట్టణంలో ప్రజలకు మౌళిక వసతులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్, వైరా పురపాలక కార్యాలయంలో పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం, పురపాలక ఆర్థిక స్థితిగతులపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.వైరా మున్సిపాలిటీ కి మంజూరు చేసిన అభివృద్ధి పనులు, పురోగతి, డంపింగ్ యార్డ్, రోజు వారి తడి, పొడి చెత్త సేకరణ,పన్నుల వసూళ్ల వివరాలు,జరుగుతున్న అభివృద్ధి పనులు, ఆర్థిక సంఘం నిధులు, డిఎంఎఫ్టీ నిధులు, నియోజకవర్గ అభివృద్ధి నిధులు, ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా చేపట్టిన పనుల వివరాలు, వాటి స్థితిగతులను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ,వైరా పురపాలకంలో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. పట్టణంలో నూతనంగా చేపడుతున్న సిసి రోడ్లు, బీటీ రోడ్లు, స్టోర్మ్ వాటర్ డ్రైయిన్స్ సంపూర్ణ వివరాలతో కూడిన నివేదిక సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పట్టణంలో ప్రాధాన్యత క్రమంలో పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.చిన్న మున్సిపాలిటీలకు ప్రారంభ దశలో కొన్ని సమస్యలు సహజంగానే ఉంటాయని, ముఖ్యంగా డంపింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని సూచించారు. మున్సిపాలిటీ స్థిరమైన అభివృద్ధి దిశగా పయనించేందుకు కొంత సమయం పడుతుందని, సొంత ఆదాయం కోసం ఇంటి పన్నులు, బకాయి పన్నులను లక్ష్యం మేరకు 100% శాతం పూర్తి స్థాయిలో వసూలు చేయాలన్నారు. రానున్న సంవత్సరాల్లో ప్రణాళికాబద్ధంగా నిధులు సమకూర్చుకుని పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం ఉంటుందని తెలిపారు.మున్సిపాలిటీ పరిధిలో కనీసం రూ.150 కోట్ల మేర అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రణాళిక రూపొందించు కోవాలని సూచించారు. ప్రభుత్వం నుంచి ఎక్కువ మొత్తంలో నిధులు మంజూరయ్యే అవకాశం ఉన్నప్పటికీ, ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే పనులకు ప్రాధాన్యతనిస్తూ నిధులను సమర్థవంతంగా వినియోగించాలని అన్నారు. ప్రజలకు స్పష్టంగా కనిపించే అభివృద్ధి పనులను చేపట్టడం ద్వారా పట్టణ రూపురేఖలు మారడంతో పాటు, ప్రజల్లో మున్సిపాలిటీపై విశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టే అభివృద్ధి పనులతో పోలిస్తే మున్సిపాలిటీ పరిధిలో చేపట్టే పనులు ప్రజలకు త్వరగా కనిపిస్తాయని, పాలక వర్గం, అధికారులు సమన్వయంతో పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.వైరా పట్టణంలో వాణిజ్య కార్యకలాపాలకు మంచి అవకాశాలు ఉన్నందున, షాపింగ్ కాంప్లెక్సులు, వాణిజ్య సముదాయాలు తదితర ఆదాయ వనరులను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. వాణిజ్య ఆస్తులను సక్రమంగా నిర్వహిస్తూ, వాటికి తగిన అద్దె రేట్లను నిర్ణయించి, క్రమం తప్పకుండా అద్దెలు వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.మున్సిపాలిటీకి సొంత ఆదాయ వనరులు పెంచుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆ ఆదాయాన్ని తిరిగి పట్టణ అభివృద్ధికి వినియోగించేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. మున్సిపాలిటీ ఆదాయం పెరిగితే ప్రజలకు మరిన్ని మౌళిక వసతులు, పౌర సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రజలకు అవసరమైన పనులను గుర్తించి వాటికి ప్రాధాన్యత ఇవ్వడం, మంజూరైన నిధులను సమర్థవంతంగా వినియోగించడం, చేపట్టిన పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయడం ద్వారా వైరా మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చెందిన పట్టణంగా తీర్చిదిద్దాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.వైరా పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణను ప్రణాళిక ప్రకారం మెరుగుపర్చాలని అన్నారు. ప్రతి రోజూ ఉదయం వార్డ్ అధికారులు, శానిటేషన్ సూపర్ వైజర్ లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పారిశుద్ధ్య నిర్వహణను పర్యవేక్షించాలని ,ప్రతి రోజూ రోడ్లను పూర్తి స్థాయిలో శుభ్రం చేయాలని,డ్రైనేజీలను క్లీన్ చేయా లని, రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం వైరా రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలోని డంపింగ్ యార్డ్ స్థలాన్ని,నిరుపయోగంగా ఉన్న మత్స్య శాఖ భవనాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పరిశీలించారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, వైరా మున్సిపల్ కమీషనర్ రామ చంద్ర రావు, తహసీల్దారు సురేష్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# గేటు కారేపల్లిలో సర్ పై గ్రామ సభ




**కారేపల్లి, ఆగస్టు 27, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లిలో గురువారం సర్పంచ్ పూసం ఎల్లయ్య అధ్యక్షతన సర్ పై గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో గ్రామపంచాయతీ ముసాయిదా ఓటర్ లిస్ట్ ను పంచాయతీ కార్యదర్శి కే. అనుష (బి ఎల్ వో) చదివి వినిపించారు. తొలగించిన ఓటర్ల పేర్లను వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి అర్హుల పేర్లు ఓటర్ లిస్ట్ లో ఉన్నాయి. తొలగించినటువంటి ఓట్లు వేరే చోట కొందరికి ఉన్నవి, కొందరు మరణించారు. 18 సంవత్సరాలు నిండిన వారు కొత్తగా ఓటర్ నమోదు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఆసరా పింఛన్ల నమోదులో భాగంగా కొత్తగా ఒంటరి మహిళలు నమోదు చేయించుకున్నటువంటి పేర్లను గ్రామసభలో చదివి వినిపించారు. అభ్యంతరాలు ఏమైనా ఉన్నాయాని గ్రామసభ ద్వారా తెలుసుకున్నారు, అప్లికేషన్ పెట్టుకున్న వారు పూర్తి అర్హులని గ్రామసభలో తీర్మానించారు. అనంతరం వచ్చే సోమవారం గ్రామపంచాయతీ పరిధిలోని పలు సమస్యలపై గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందల శ్రీనివాస్, వార్డు మెంబర్ భూక్యా రమేష్, నాయకులు సాయిన్ని తిరపతయ్య, జక్కుల కుమార్, అంగన్వాడి టీచర్లు లక్ష్మి ,నాగమణి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల అనుమతుల్లో ఎలాంటి జాప్యం ఉండొద్దు

(మొదటి పేజీ తరువాయి...)

అనవసర జాప్యం జరగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గత సమావేశం నుంచి 28 కొత్త యూనిట్లు 64 రకాల అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోగా, వాటిలో 32 అనుమతులను నిర్ణీత సమయంలో మంజూరు చేసినట్లు తెలిపారు.అనుమతుల మంజూరులో సాంకేతిక సమస్యలు తలెత్తితే సంబంధిత శాఖల అధికారులు పరస్పరం సమన్వయం చేసుకొని వాటిని వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఏదైనా దరఖాస్తు అనుమతిలో జాప్యం జరిగితే అందుకు గల కారణాలను తప్పనిసరిగా లిఖిత పూర్వకంగా నమోదు చేయాలని ఆదేశించారు.అనుమతి మంజూరుకు అవసరమైన అదనపు సమాచారం, వివరణలు లేదా ప్రశ్నలను దరఖాస్తుదారులకు స్పష్టంగా లిఖిత పూర్వకంగా తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. తిరస్కరించే దరఖాస్తుల విషయంలో కూడా తగిన, స్పష్టమైన కారణాలను తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు.తిరస్కరించిన దరఖాస్తులకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు అందినట్లయితే వాటిని నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రూ.2.58 కోట్ల పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఆమోదం డీఐపీసీ సమావేశంలో మొత్తం 22 యూనిట్లకు వివిధ పారిశ్రామిక ప్రోత్సాహకాల క్రింద రూ. 2,58,18,743 మంజూరుకు ఆమోదం లభించింది.పెట్టుబడి సబ్సిడీ క్రింద ఎస్టీ కేటగిరీకి చెందిన 8 యూనిట్లకు రూ.1,83,27,581, ఎస్సీ కేటగిరీకి చెందిన 8 యూనిట్లకు రూ. 69,13,112, ఓసీ కేటగిరీకి చెందిన 2 యూనిట్లకు రూ.2,72,232 ప్రోత్సాహకాలకు ఆమోదం తెలిపారు.వడ్డీ క్రింద ఎస్టీ కేటగిరీకి చెందిన 2 యూనిట్లకు రూ.1,21,509, పవర్ కాస్ట్ క్రింద ఓసీ కేటగిరీకి చెందిన 2 యూనిట్లకు రూ.1,84,309 ప్రోత్సాహకాలకు ఆమోదం లభించింది.పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహకాలను అర్హులైన పారిశ్రామికవేత్తలకు సకాలంలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పరిశ్రమల అనుమతుల ప్రక్రియను మరింత పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తూ పారిశ్రామికవేత్తలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జీఎం ఇండస్ట్రీస్ ప్రవీణ్ కుమార్,ఎల్‌డీఎం రవి ప్రసాద్, ఆర్టీఓ శ్రీనివాసరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ముజాహిద్, ఇండస్ట్రీస్ ఏడి నకుల్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం గడ్డపై ఉద్యోగుల మహాగర్జన

(మొదటి పేజీ తరువాయి...)

నిదర్శనంగా నిలిచింది. మహాధర్నాకు టీజీఇజేఏసీ ఖమ్మం జిల్లా చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా, జిల్లా కన్వీనర్ కొంగర వెంకటేశ్వరరావు సమన్వయం చేశారు. వివిధ భాగస్వామ్య ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



**ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు,**

ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం చూపి వారికి ఆర్థిక, సేవా, ఆరోగ్య భద్రత కల్పించే దిశగా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని టీజీఇజేఏసీ నాయకులు కోరారు.రెండవ పే రివిజన్ కమిషన్ (పి ఆర్ సి ) నివేదికను వెంటనే తెప్పించి, నిర్ణీత గడువులోగా అమలు చేయాలి.పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను వెంటనే విడుదల చేయాలి.సుమారు రూ.10,000 కోట్ల మేర పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల బిల్లులను త్వరితగతిన చెల్లించాలి.సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానం ( ఓ పి ఎస్ )ను పునరుద్ధరించాలి.ఉద్యోగుల ఆరోగ్య పథకం ( ఈ హెచ్ ఎస్ ఎన్ హెచ్ ఎస్ ను పూర్తిస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలి.సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి.గుంటుపల్లి శ్రీనివాసరావు ఈ సందర్భంగా టీజీఇజేఏసీ ఖమ్మం జిల్లా చైర్మన్ శ్రీ గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఖమ్మం జిల్లా ఉద్యోగులు మరోసారి తమ ఐక్యత, క్రమశిక్షణ, సంఘటిత శక్తిని చాటారని అన్నారు.సుమారు 5,000 మంది ఉద్యోగులు ఒకే వేదికపైకి వచ్చి మహాధర్నాను విజయవంతం చేయడం ఉద్యోగుల ఐక్యతకు గొప్ప నిదర్శనమన్నారు. ఉద్యోగుల సమస్యలు ఏ ఒక్క శాఖకు, ఏ ఒక్క సంఘానికి సంబంధించినవి కావని, మొత్తం ఉద్యోగ వర్గానికి సంబంధించిన సామూహిక సమస్యలని ఆయన పేర్కొన్నారు.

రెండు వ పి ఆర్ సి , ఆరు డి ఎ లు, ఈ హెచ్ ఎస్ , పెండింగ్ బిల్లులు, సీపీఎస్ రద్దు– ఓ పి ఎస్ పునరుద్ధరణ వంటి అంశాలు ఉద్యోగుల కుటుంబాల ఆర్థిక భద్రత, భవిష్యత్తుతో ముడిపడి ఉన్నాయని తెలిపారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ అంశాలపై ఉద్యోగుల్లో ఆవేదన ఉందని, ఆ ఆవేదనను ప్రభుత్వం సానుకూల దృక్పథంతో అర్థం చేసుకుని పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు.ఉద్యోగులు ప్రభుత్వానికి వ్యతిరేకం కాదు. ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తూ ప్రజలకు సేవలందించేది ఉద్యోగ వర్గమే. అదే సమయంలో ఉద్యోగుల న్యాయమైన సమస్యలు కూడా పరిష్కారం కావాలని కోరుకోవడం సహజం. ఉద్యోగుల ఆవేదనను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్నాం” అని శ్రీ గుంటుపల్లి శ్రీనివాసరావు అన్నారు.ఉద్యోగుల ఐక్యతను మరింత బలోపేతం చేసుకుని, పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.మన సమస్యలపై మనమంతా ఒక్క గొంతుగా మాట్లాడితేనే మన విన్నపానికి మరింత బలం వస్తుంది. ఐక్యతను కాపాడుకుంటూ, క్రమశిక్షణతో, ప్రజాస్వామ్య పద్ధతిలో మన న్యాయమైన హక్కుల సాధన కోసం ముందుకు సాగుదాం” అని ఉద్యోగులకు ఆయన పిలుపునిచ్చారు.ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కార చర్యలు చేపడితే ఉద్యోగ వర్గాల్లో మరింత నమ్మకం, ఉత్సాహం పెరుగుతుందని ఆయన అన్నారు. గురువారం ఉదయం కురిసిన భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సుమారు 5,000 మంది ఉద్యోగులు, పెన్షనర్లు హాజరు కావడం వారి ఆవేదనను తెలియజేస్తోందన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉద్యోగులది ప్రత్యేక పాత్ర అని, అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అత్యంత నిర్లక్ష్యానికి గురైన వర్గాల్లో ఉద్యోగ వర్గం కూడా ఉందని ఆయన అన్నారు. ఇదే ఉత్సాహంతో వచ్చేనెల 10వ తారీఖున హైదరాబాదులో జరిగే కార్యక్రమానికి ఖమ్మం నుంచి భారీ సంఖ్యలో ఉద్యోగులు హాజరుకావాలని కోరారు.ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారమే మన లక్ష్యం” అని ఆయన స్పష్టం చేశారు.అన్ని ఉద్యోగ సంఘాల సమన్వయంతోనే మహాధర్నా విజయవంతం:కొంగర వెంకటేశ్వరరావు టీజీఇజేఏసీ ఖమ్మం జిల్లా కన్వీనర్ కొంగర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ,జిల్లాలోని వివిధ ఉద్యోగ సంఘాలు, అసోసియేషన్లు, ఫెడరేషన్లు, ఉపాధ్యాయ సంఘాలు, పెన్షనర్ సంఘాలు, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగ సంఘాలు సమన్వయంతో పాల్గొనడం వల్లే మహాధర్నా విజయవంతమైం దన్నారు.ఉద్యోగుల ఆర్థిక, సేవా, పెన్షన్, ఆరోగ్య సంబంధిత సమస్యల పరిష్కారానికి అన్ని సంఘాల మధ్య సమన్వయం, ఐక్యత అవసరమన్నారు. పిఆర్సి డిఏ, లు, ఈ హెచ్ ఎస్ , పెండింగ్ బిల్లులు,సీపీఎస్ రద్దు–ఓ పి ఎస్ పునరుద్ధరణ వంటి అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తగిన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.భవిష్యత్తులో కూడా ఉద్యోగుల ప్రయోజనాల కోసం అన్ని భాగస్వామ్య సంఘాలను సమన్వయం చేసుకుంటూ ప్రజాస్వామ్య పద్ధతిలో కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.ఉద్యోగుల సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి: భాగస్వామ్య సంఘాల నాయకులుమహాధర్నాలో పాల్గొన్న వివిధ ఉద్యోగ,ఉపాధ్యాయ, గెజిటెడ్ అధికారులు, పెన్షనర్, కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యలు ఏ ఒక్క సంఘానికి పరిమితమైనవి కావని, మొత్తం ఉద్యోగ వర్గానికి సంబంధించినవని పేర్కొన్నారు.ప్రస్తుతం పెరుగుతున్న ఆర్థిక బాధ్యతలు,పెండింగ్‌లో ఉన్న డి ఎ లు, పి ఆర్ సి అమలు, పెండింగ్ బిల్లుల చెల్లింపులు, ఆరోగ్య పథకం అమలు వంటి అంశాలు ఉద్యోగులపై ప్రభావం చూపుతున్నాయని తెలిపారు.ప్రభుత్వం ఉద్యోగుల ఆవేదనను పరిగణనలోకి తీసుకుని త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఉద్యోగులు ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్నారని, అదే సమయంలో వారి న్యాయమైన సమస్యలకు కూడా పరిష్కారం లభిస్తే ఉద్యోగుల్లో మరింత ఉత్సాహం, నిబద్ధత పెరుగుతుందని నాయకులు అన్నారు.మహాధర్నా అనంతరం కలెక్టరేట్‌కు భారీ ర్యాలీ మధ్యాహ్నం రెండు గంటలకు మహాధర్నా ముగిసిన అనంతరం కార్యక్రమానికి హాజరైన ఉద్యోగులు భారీ ర్యాలీగా ఖమ్మం కలెక్టరేట్‌కు తరలివెళ్లారు. ఉద్యోగుల నినాదాలతో ర్యాలీ ఉత్సాహభరితంగా సాగింది.అనంతరం టీజీఇజేఏసీ ఖమ్మం జిల్లా నాయకులు, వివిధ భాగస్వామ్య ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రతినిధులు కలిసి ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఏస్ ని కలసి ఉద్యోగుల ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు.వినతిపత్రంలో రెండవ వ పి ఆర్ సి అమలు, ఆరు పెండింగ్ డి ఎ ల విడుదల, సుమారు రూ.10,000 కోట్ల పెండింగ్ బిల్లుల చెల్లింపు, ఈ హెచ్ ఎస్, ఎన్ వి హెచ్ ఎస్ సమర్థవంతమైన అమలు,సీపీఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ పునరుద్ధరణతో పాటు ఉద్యోగుల ఇతర న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి,సాధ్యమైనంత త్వరగా పరిష్కార చర్యలు చేపట్టేలా సంబంధిత ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి వినతిపత్రాన్ని పంపించాలని జిల్లా కలెక్టర్‌ను టీజీఇజేఏసీ నాయకులు కోరారు.ఖమ్మం జిల్లా ఉద్యోగుల ఐక్యతకు నిదర్శనంగా మహాధర్నా ఆగస్టు 27న జరిగిన టీజీఇజేఏసీ మహాధర్నా ఖమ్మం జిల్లా ఉద్యోగుల ఐక్యతకు, సంఘటిత శక్తికి నిదర్శనంగా నిలిచిందని టీజీఇజేఏసీ నాయకులు పేర్కొన్నారు.వివిధ ఉద్యోగ సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, పెన్షనర్ సంఘాలు,కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగ సంఘాలు ఒకే వేదికపైకి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఉద్యోగుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తగిన నిర్ణయాలు తీసుకుంటుందనే ఆశాభావాన్ని నాయకులు వ్యక్తం చేశారు.ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం లభించే వరకు ఐక్యత, సమన్వయం,క్రమశిక్షణతో ప్రజాస్వామ్య పద్ధతిలో తమ విన్నపాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని, అవసరమైతే దశలవారీగా పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.ఈ మహాధర్నా కార్యక్రమానికి పెన్షనర్స్, టీఎస్ యుటిఎఫ్ ,టీపీటీఫ్ ,మున్సిపల్ ఫోరం, ఇరిగేషన్ ఫోరం తదితర సంఘాలు భారీ ర్యాలీగా తరలివచ్చి సంఘీభావం తెలిపారు.ధర్నా కార్యక్రమానికి హాజరైన ఉద్యోగులకు రెవెన్యూ అసోసియేషన్ తరపున టి.సునీల్ రెడ్డి, టీ, స్నాక్స్, వాటర్ బాటిల్స్ అందించారు.ఈ కార్యక్రమంలో టీజీఇజేఏసీ నాయకులు టి.సునీల్ రెడ్డి, పారుపల్లి నాగేశ్వరరావు, కట్ట.శేఖర్, రంగారావు,రాయల నరసింహారావు ,ఎస్.కే. రంజాన్, దుర్గా భవానీ,రాజేష్,విజయ్, వెంగలరావు,మోదుగు వేలాద్రి, కొణిదేన శ్రీనివాస్,ఎం. సుబ్బయ్య, టి. వేణు,వీరస్వామి, మల్లెల రవీంద్ర ప్రసాద్,యలమద్ది వెంకటేశ్వర్లు(వై.వి).,బిక్కు,వెంకట రమణ,వెంకటేశ్వర్లు,వేంకటపతి రాజు, ధరావత్ రాములు, మట్టా శ్రీనివాస్, సింగారపు వేణు, నాగిరెడ్డి, కరంచంద్, పరిష పుల్లయ్య, శేష ప్రసాద్, పుష్ప రాజ్,రాంబాబు, ఉషశ్రీ, సుధారాణి,విజయ కుమారి, జెడ్.ఎస్.జైపాల్, తాళ్లూరి శ్రీకాంత్, కొమరగిరి దుర్గాప్రసాద్, వల్లపు వెంకన్న, బి.చంద్రశేఖర్, ఎర్ర రమేష్, బెజ్జంకి ప్రభాకరాచారి, కోటపాటి రుక్మారావు, అశ్లాం, జిలాని, గఫూర్, మృదుల, రాధికా రెడ్డి, లలిత కుమారి, విజయ, శ్రీధర్ సింగ్, వీరన్న, ప్రసాద్, నాగుల్ మీరా,గురుమూర్తి, కోమలి, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ప్రాణాలతో విద్యుత్ శాఖ చెలగాటం..!!

**తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి, ఆగస్టు 27:** వ్యవసాయ పొలాల్లో విద్యుత్ తీగలు కిందికి వేలాడుతూ ప్రమాదకరంగా మారుతున్నా విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంపై రైతులు, గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బంధంపల్లి నుంచి హస్నాబాద్ వెళ్లే మార్గమధ్యంలో వ్యవసాయ విద్యుత్ తీగలు చేతులెత్తితే తగిలేంత తక్కువ ఎత్తులో వేలాడుతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ప్రస్తుతం కొన్ని చోట్ల కర్రల సాయంతో తీగలను పైకి నిలిపి ఉంచడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.ఇలాంటి ప్రమాదకర పరిస్థితుల కారణంగా గతంలో దూకిటెద్దులు సైతం విద్యుత్ షాక్‌కు గురై మృత్యువాత పడిన ఘటనలు చోటుచేసుకున్నాయని రైతులు చెబుతున్నారు.




వాటితోపాటు పలువురు రైతులు కూడా విద్యుత్ ప్రమాదాలకు గురైన సందర్భాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ ప్రమాదాలు పునరావృతం కాకుండా శాశ్వత చర్యలు చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.మరోవైపు కొందరు రైతులకు విద్యుత్ భద్రతపై సరైన అవగాహన లేకపోవడంతో బావుల వద్ద మోటార్లకు విద్యుత్ సరఫరా కోసం నిబంధనలకు విరుద్ధంగా తీగలను తగిలించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఇలాంటి అనధికారిక విద్యుత్ కనెక్షన్లు, నాసిరకం వైర్లు, తాత్కాలిక ఏర్పాట్లు కూడా ప్రమాదాలకు కారణమవుతున్నాయని అంటున్నారు.రైతులు, వ్యవసాయ కూలీలు, పశువుల ప్రాణాలకు ముప్పు కలిగించే పరిస్థితులు ఉన్నప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి రైతులకు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. ముఖ్యంగా వ్యవసాయ సీజన్‌లో పొలాల్లో విద్యుత్ తీగలు, స్తంభాలు, మోటార్ల కనెక్షన్లను పరిశీలించి ప్రమాదకరమైన వాటిని సరిచేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే.. ప్రమాదం జరగకముందే నివారణ చర్యలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలను వెంటనే సరిచేయడంతోపాటు, రైతులకు విద్యుత్ భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరుతున్నారు.

## ఈ నెల 30న జిల్లా స్థాయి U-19 చెస్ పోటీలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఈ నెల 30వ తేదీన బాల బాలికలకు జిల్లా స్థాయి U-19 చెస్ పోటీలను గోపాలపురంలో గల ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా చెస్ అసోసియేషన్ సభ్యులు టి. వీరన్న తెలిపారు.ఈ పోటీలకు సంబంధించిన బ్రోచర్‌ను అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) డి.శ్రీనివాసరెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి డి . సదానందం చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ మరియు టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సభ్యులు టి. వీరన్న, పి . శివకృష్ణ, పి . మనీష్ పాల్గొన్నారు.పోటీలకు సంబంధించిన మరింత సమాచారం మరియు వివరాల కోసం 7075326296, 8328102378 ఫోన్ నంబర్లలో సంప్రదించాల్సిందిగా నిర్వాహకులు కోరారు.

## ముదిగొండ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ముదిగొండ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ స్టేషన్ నిర్వహణ, స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసుల వివరాలు, కేసుల దర్యాప్తు పురోగతిని పరిశీలించారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను,సిబ్బంది పనితీరును పరిశీలించిన కమిషనర్,ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని అధికారులకు సూచించారు.పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, నేర నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చే బాధితులు, ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు. ఈ సందర్భంగా సెక్టర్ అధికారులు, పోలీస్ సిబ్బందితో మాట్లాడారు.కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, సిఐ మురళి పాల్గొన్నారు.

## మండలం లో మరో ఐదు పాఠశాలలు ఎంపిక

- **కోనాయిగూడెం పాఠశాల ఉపాధ్యాయురాలి పై విచారణ.**





**నేలకొండపల్లి, ఆగస్టు 27 ప్రజా జ్యోతి:** మండలం లోని కృత్రిమ విద్య కు మరో ఐదు పాఠశాలలను ఎంపిక చేసినట్లు నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు తెలిపారు. మండల కేంద్రంలో సింగారెడ్డిపాలెం పాఠశాల లోని ఉపాధ్యాయులకు ఏఐ పై శిక్షణ ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...మండలం లోని గతంలో ఒక్క సింగారెడ్డిపాలెం లో మాత్రమే ఏఐ ఉన్నట్లు తెలిపారు. రెండో దశలో పైనంపల్లి, చెరువుమాదారం, రాయగూడెం, నేలకొండపల్లి, రాజేశ్వరపురం ప్రాథమిక పాఠశాల లను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆయా పాఠశాల లకు నాలుగు కంప్యూటర్లు చొప్పున. ఇతర మెటీరియల్ ను కూడ అందించినట్లు తెలిపారు. ఏఐ పై మరింత అవగాహన కల్పించేందుకు ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల లో ఏఐ విద్య తో మరింత బలోపేతం కానున్నట్లు తెలిపారు. త్వరలోనే ఐదు పాఠశాలలో ఏఐ తరగతులు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. చెరువుమాధారం ప్రభుత్వ వసతి గృహం ను తనిఖీ చేశారు. విద్యార్థులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. వంట గదులను పరిశీలించారు. బియ్యం, నిత్యవసర సరుకుల నాణ్యత ను పరిశీలించారు. కోనాయిగూడెం పాఠశాల ఉపాధ్యాయురాలి పై విచారణ.. మండలం లోని కోనాయిగూడెం పాఠశాల ఉపాధ్యాయురాలు లలిత కుమారి పై గ్రామస్తులు, పేరెంట్స్ ప్రజావాణి లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు యంఈవో చలపతిరావు విచారణ చేపట్టారు. పాఠశాల ను తనిఖీ చేశారు. ఉపాధ్యాయురాలి ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తన పై వచ్చిన ఆరోపణల పై లిఖితపూర్వకంగా సంజాయిషి ఇవ్వాలని కోరటంతో...ఫిర్యాదులో ఉన్న అంశాల పై యంఈవో కు లిఖిత పూర్వకంగా అందించారు. ఈ సంజాయిషి ని డీఈవో కు అందించనున్నట్లు యంఈవో తెలిపారు.

# జిల్లాలో ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ (సర్)

- **జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్య నారాయణ గౌడ్**



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్య నారాయణ గౌడ్ జిల్లాలోని గ్రామ సభల పర్యవేక్షణలో భాగంగా గురువారం ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గం తల్లాడ మండలం లోని మల్లారం గ్రామంలో, వైరా నియోజకవర్గం వైరా మండలం లోని గొల్లపూడి గ్రామంలో నిర్వహిస్తున్న గ్రామ సభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ మల్లారం గ్రామంలో 3552 మంది ఓటర్ లు ఉన్నారని అందులో 507 మంది ఓటర్లకు నోటీస్ లు ఇవ్వనున్నారని ఈ సందర్భంగా బూత్ లెవెల్ ఏజెంట్లు ధనకొండ నరసింహారావు, కటిక శ్రీరామమూర్తి, భూక్యా అంజయ్యలకు పలు సూచనలు చేశారు.మన భారత్ రాజ్యాంగం కల్పించిన హక్కు లో భాగంగా అర్హత గల ప్రతి పౌరుని ఓటు జాబితాలో చేర్చే విధంగా కృషి చేయాలని,ఎన్నికల సంఘం అధికారుల సూచనల మేరకు కావలసిన పత్రాలు అందించాలని తద్వారా ప్రతి పౌరుని ఓటు జాబితాలో చేర్చే విధంగా పనిచేయాలని బూత్ లెవెల్ ఏజెంట్లకు దిశా నిర్దేశం చేశారు.అనంతరం వైరా నియోజకవర్గం వైరా మండలంలోని గొల్లపూడి గ్రామంలో జరిగిన గ్రామ సభలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఈ సందర్భంగా నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ గొల్లపూడి గ్రామంలో 1668 మంది ఓటర్లు ఉన్నారని వారిలో 48 మంది ఓటర్లకు నోటీసులు ఇవ్వనున్నారని ఎన్నికల అధికారులకు కావలిసిన సమాచారం అందించి అర్హత గల ప్రతి పౌరుని ఓటు జాబితాలో చేర్పించాలని బూత్ లెవెల్ ఏజెంట్లు మేడూరి రామకృష్ణ, షేక్ సైదాలకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గొడుగునూరి లక్ష్మీ రెడ్డి గారు, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు గోవిందు శ్రీనివాస్ ,ఓబీసీ సెల్ వైస్ కార్యదర్శి ఇంచార్జ్ కోసూరు వెంకటేశ్వర్లు (కె.వి), మాజీ జెడ్పిటిసి ఎం. తల్లా ప్రసాద్,వెంకటరమణారెడ్డి మల్లారం గ్రామంలో సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ , గొల్లపూడి గ్రామంలో సర్పంచ్ మేడూరి రామారావు,ఉప సర్పంచ్ యశోద, కాంగ్రెస్ నాయకులు ఎర్రి నరసింహారావు, తల్లాడ మండలం ఉపాధ్యక్షులు తాళ్ల జోసెఫ్,తుమ్మలపల్లి రమేష్ దాసరి శ్రీనివాసరావు ,ఎర్రి కృష్ణారావు, దుగ్గిదేవర సీతారామయ్య , గోగుల రాఘవ తోట మురళి పూనాటి పిచ్చియ్య , సైధా, ఈవూరి వెంకటేశ్వర్లు, కొత్తపల్లి వెంకటేశ్వరరావు,కోటేశ్వరరావునవీన్, బాబు, డేవిడ్ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో బీజేపీ ఫైర్.!

- **ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై కదం తొక్కిన కమలదళం**
- **ఉద్రిక్తంగా మారిన జెడ్పీ సెంటర్ ఆందోళన**
- **పోలీసుల ఈడ్చివేత, నెల్లూరి కోటేశ్వరరావు సహా నేతల అరెస్ట్**
- **విద్యార్థుల భవిష్యత్తుతో సర్కారు చెలగాటం**
- **నిధులు ఇవ్వకుంటే మంత్రులను రోడ్లపైనే అడ్డుకుంటాం**
- **బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం నగరంలో భారతీయ జనతా పార్టీ చేపట్టిన ఆందోళన తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం జెడ్పీ సెంటర్ వద్ద పార్టీ శ్రేణులు కదం తొక్కాయి.శాంతియుతంగా నిరసన తెలుపుతున్న నాయకులను పోలీసులు అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం పెరిగి తోపులాటకు దారితీసింది.పరిస్థితి అదుపుతప్పడంతో రోడ్డుపై బైఠాయించిన నాయకులను పోలీసులు బలవంతంగా ఈడ్చుకువెళ్లి అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించడంతో ఖమ్మం జెడ్పీ సెంటర్ రణరంగాన్ని తలపించింది.విద్యార్థుల పక్షాన అలుపెరగని పోరాటం చేస్తున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు.వద్దురా నాయ నా కాంగ్రెస్ పాలన, దొంగల రాజ్యం.. దోపిడీ రాజ్యం అంటూ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. ఈ సందర్భంగా పోలీసుల వలయాన్ని ఛేదించుకుని ముందుకు వెళ్లేందుకు యత్నించిన ఆందోళనకారులను బలవంతంగా అదుపులోకి తీసుకుని పోలీస్ వాహనాల్లో ఎక్కించారు. ఈ అరెస్టుల పర్వంతో ఖమ్మం నగరంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. పేద, మధ్యతరగతి విద్యార్థుల ఉన్నత చదువుల ఆకాంక్షను రాష్ట్ర ప్రభుత్వం దారుణంగా నీరుగారుస్తోందని ఆయన మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల సాధన కోసం బీజేపీ గత నెల రోజులుగా అలుపెరగని పోరాటం చేస్తోందని గుర్తుచేశారు. బకాయిలు పేరుకుపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 40 లక్షల కుటుంబాలు తీవ్ర మనోవేదనకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎనిమిదేళ్లుగా కళాశాలలకు కనీస నిర్వహణ నిధులు అందక, విద్యాసంస్థలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయని స్పష్టం చేశారు. ఫీజులు చెల్లించనిదే విద్యార్థులకు యాజమాన్యాలు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీంతో చదువు పూర్తయినా ఉద్యోగాలకు వెళ్లలేక యువత రోడ్డున పడుతోందని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు.

పాలిటెక్నిక్ కళాశాలలను సందర్శించి విద్యార్థుల సమస్యలు తెలుసుకుందామనుకున్న నాయకులను నిజాం కాలం నాటి తరహాలో గృహనిర్బంధాలు చేయడం, అక్రమంగా అరెస్టులు చేయడం ఈ ప్రభుత్వ నిరంకుశత్వానికి పరాకాష్ట అని కోటేశ్వరరావు ధ్వజమెత్తారు. పాలకులు తమ స్వలాభం కోసం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్నారని, విద్యార్థుల భవిష్యత్తును గాలికి వదిలేశారని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే కళ్లు తెరిచి పెండింగ్ బకాయిలను విడుదల చేయకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులను సైతం రోడ్ల మీద తిరగనివ్వబోమని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. పరిపాలన చేతకాకపోతే తక్షణమే ప్రభుత్వాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.విద్యార్థి లోకం కన్నెర్రజేస్తే కాంగ్రెస్ సర్కారు ఆ యువత ఆగ్రహజ్వాలల్లో కాలిపోక తప్పదని ఆయన స్పష్టం చేశారు. దేశంలో డబుల్ ఇంజిన్ సర్కార్ అండ ఉన్న రాష్ట్రాల్లోనే ప్రజలు సుఖసంతోషాలతో, అభివృద్ధి పథంలో పయనిస్తున్నారని,తెలంగాణలోనూ ఆ మార్పు రావాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కోటేశ్వరరావు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో శ్యామ్ రాథోడ్,నున్న రవి కుమార్ ,అల్లిక అంజయ్య, కొణతం లక్ష్మీనారాయణ, నకిరేకంటి వీరభద్రం, శ్రీరామనేని మణి , మంద సరస్వతి ,శాసనాలు సాయిరాం, పమ్మీ అనిత, ఆర్ వి ఎస్ యాదవ్, రుద్ర గాని మాధవ్ బి.కొండ శ్యామ్, శ్రీ లక్ష్మీ రెడ్డి, ఫణి కుమారి, స్వర్ణ, భద్రం , గోనెల శివ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రానికి అనారోగ్యం

- భట్టి ఇలాకాలో బాధలు పడుతున్న రోగులు,
- సిబ్బంది కొరతతో కునారిల్లుతున్న దావా ఖానా,
- పి హెచ్ సి లకు గత మూడేళ్ల నుండి నిధులు కొరత,
- ఆసుపత్రికి మెరుగైన సౌకర్యాలు కల్పించాలి,
- సిపిఎం పార్టీ బృందం సర్వే,





**ఎర్రుపాలెం ప్రజాజ్యోతి** మండల పరిధిలో బనిగండ్లపాడు 30 పడకల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పూర్తిస్థాయి వైద్య సౌకర్యాలు లేక సిబ్బంది కొరతతో ఆరోగ్య కేంద్రం అనారోగ్యంతో కునారిల్లుతుందని రాష్ట్ర ప్రభుత్వం దీన్ని బాగు చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు డిమాండ్ చేశారు. ఎరుపాలెం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సర్వే నిర్వహించగా సర్వేలో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయన్నారు. అనంతరం రోగులను పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ వైద్యాధికారి ప్రశాంత్ ను కలిసి సిబ్బంది కొరత హాస్పిటల్ లో గల సౌకర్యాలు తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రభాకరరావు మాట్లాడుతూ ఎంబిబిఎస్ జనరల్ డాక్టర్ లు 24 గంటలు మూడు షిఫ్టు ల వారీగా డ్యూటీలో విధులు నిర్వహించాలని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. 31 గ్రామపంచాయతీలు 50వేల పైచిలుకు జనాభా కలిగిన అతి పెద్ద మండలానికి ఒకే ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉందని అన్నారు. ఆంధ్రాకు సరిహద్దు అయిన గ్రామాల నుండి ఆరోగ్య కేంద్రానికి రావాలంటే సుమారు 25 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయాల్సి వస్తుందని అన్నారు. ఐదుగురు డాక్టర్లు పనిచేయాల్సి ఉండగా ఇద్దరు వైద్యులు మాత్రమే సేవలు అందిస్తున్నారని ప్రజా వైద్యం కుంటు పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫార్మసిస్ట్,లాబ్ టెక్నీషియన్స్,స్టాఫ్ నర్సులు,హెడ్ నర్సులు, హెల్త్ అసిస్టెంట్స్, ఎం ఎల్ హెచ్ పి లు గణనీయంగా సిబ్బంది కొరత ఉందని వీరు కూడా డిప్యూటేషన్ మీద పనిచేస్తున్నారన్నారు.మండల వ్యాప్తంగా తొమ్మిది సబ్ సెంటర్లు ఉండగా 9 మంది ఏఎన్ఎం లకు గాను ప్రస్తుతం నలుగురు మాత్రమే పనిచేస్తున్నారు. మండలంలో 9 సెకండ్ ఏఎన్ఎం లను నియమించకపోవడంతో భట్టి ఇలాకాలో రోగులకు సరైన వైద్యం అందక వైద్య సిబ్బంది లేక విజయవాడ ఖమ్మం ప్రైవేటు ఆసుపత్రులకు ప్రజలు సంపాదించిన సగం ధనాన్ని వ్యయం చేస్తున్నారని విమర్శించారు. ఉపముఖ్యమంత్రిగా ఉండి తన నియోజకవర్గం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డాక్టర్లు ఇతర సిబ్బందిని హాస్పటల్ కు కావలసిన పరికరాలను సౌకర్యాలను ఏర్పాటు చేయడంలో భట్టి నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు.ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ లేదని విమర్శించారు. సంవత్సరాల తరబడి సిబ్బందిని భర్తీ చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రులను గాలికి వదిలేశారని అన్నారు. ఇక్కడ పనిచేస్తున్న సిబ్బందిని ఇతర ప్రాంతాలకి పంపి ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. రోగులకు కావాల్సిన మందులను అందించలేకపోతున్నారని ఇన్సులిన్ కూడా అందుబాటులో ఉండటం లేదని ప్రైవేట్ మెడికల్ షాపులపైనే ఆధారపడాల్సి వస్తుందని రోగులు తెలియజేసినట్లు చెప్పారు. రోగుల వ్యాధుల నిర్ధారణ పరిచే రక్త పరీక్ష పరికరాలు లేబోరేటరీ లేక,ఇక్కడి నుండి రక్త నమూనాల ను జిల్లా ఆసుపత్రి కు పంపిస్తే జిల్లా ఆస్పటల్ నుండి రక్త నమూనాల డేటాను సరైన సమయంలో పంపించకుండా రోగుల ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్నారని దుయ్య బట్టారు. దీని వలన రోగులు ప్రైవేట్ హాస్పటల్ కి వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారని ఆవేదన చెందారు.30 పడకల ఆసుపత్రి శిధిలావస్థకు చేరుకున్నాక తాత్కాలికంగా ఆయుష్మాన్ భవనంలోకి మార్చి మండల ప్రజలందరికీ వైద్య సేవలు అందిస్తున్నారని.పాత బిల్డింగ్ లో ఉన్నా ఇక్యుమెంట్స్ పరికరాలను ఉన్న సిబ్బందికి హ్యాండ్ వర్క్ చేయలేదని, ఆ పరికరాలను ఉపయోగించుకోలేక పోతున్నారని వెంటనే హ్యాండ్ వర్క్ చేసి ఉపయోగంలోకి తేవాలని డిమాండ్ చేశారు.హాస్పిటల్ లో తాత్కాలిక ఖర్చుల నిమిత్తం గత మూడు సంవత్సరాల నుండి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయకుండా కోత పెట్టారని,అట్టి ఖర్చులను వైద్యాధికారుల సొంత డబ్బులు పెడుతున్నారని విమర్శించారు. ఆసుపత్రి చుట్టు పరిశుభ్రత దయానికంగా ఉందనన్నారు. సమస్యల వలయంగా మారిన హాస్పిటలను అనారోగ్యంతో కునారిల్లుతున్న దవాఖానాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బాగు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సర్వే కార్యక్రమంలో వృత్తి సంఘం జిల్లా నాయకులు గౌర్రాజు రాములు,షేక్ లలా సా హెబ్,దూదిగం బసవయ్య,నా గులవంచ వెంకటరామయ్య,బేతి శ్రీనివాసరావు,షేక్ మదార్ సాహెబ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ దౌర్జన్యాలను వెంటనే అరికట్టాలి

- అరాచకాలు ఆపక పోతే ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తాం
- మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు
- భట్టి ప్రోత్సాహంతో మట్టి మాఫియా కోట్లలో నడుస్తుంది
- పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తలుగా వ్యవహరిస్తే,చిక్కులు తప్పవు
- అధికారులకు, పోలీసులకు ప్రజల తరపున రెఫరెండం ఇచ్చిన మాజీ జడ్పి చైర్మన్ లింగాల



**బోనకల్, ఆగస్టు 27 (ప్రజా జ్యోతి):** మండలంలో కొనసాగుతున్న అక్రమాలు, అధికార పార్టీ నేతల దౌర్జన్యాలు, మట్టి అక్రమ రవాణా వంటి వ్యవహారాలను వెంటనే అరికట్టాలని, లేనిపక్షంలో ప్రజల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు హెచ్చరించారు. బోనకల్ మండల ముఖ్య నాయకులతో గురువారం జానికిపురంలో నిర్వహించిన సమావేశంలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బోనకల్ మండలంలో భట్టి విక్రమార్క ప్రోత్సాహంతో మట్టి మాఫియా కోట్ల రూపాయల వ్యవహారంగా మారిందని కమల్ రాజు ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా మట్టి తవ్వకాలు, తరలింపులు జరుగుతున్నా సంబంధిత అధికారులు,పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రజల సంపదను కొంత మంది అక్రమార్కులు దోచుకుంటుంటే అధికార యంత్రాంగం, పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించడం సరికాదన్నారు."మట్టి మాఫియాను వెంటనే అరికట్టాలి. అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. అధికార పార్టీ అండదండలతో అక్రమాలు కొనసాగితే ప్రజలను సమీకరించి కలిసొచ్చే పార్టీలతో పోరాటం తప్పదు" అని కమల్ రాజు స్పష్టం చేశారు. పోలీసులు..అధికార పార్టీ కార్యకర్తల మాదిరిగా వ్యవహరిస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని కమల్ రాజు హెచ్చరించారు. పోలీసుల విధి ప్రజలందరికీ సమానంగా న్యాయం చేయడం, చట్టాన్ని కాపాడటమే తప్ప ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగా వ్యవహరించడం కాదన్నారు"పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తలుగా వ్యవహరిస్తే చిక్కులు తప్పవు అన్నారు. చట్టం ఎవరికీ చుట్టం కాదు. అధికారంలో ఉన్న పార్టీకి ఒక న్యాయం, ప్రతిపక్షానికి మరో న్యాయం అనే విధానం కొనసాగితే ప్రజలు చూస్తూ ఊరుకోరు" అని ఆయన అన్నారు. ప్రతిపక్ష పార్టీకి చెందిన అభ్యర్థులు సర్పంచులుగా గెలిచిన గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యానికి పాల్పడుతోందని కమల్ రాజు ఆరోపించారు. ప్రజలు తమ ఓటుతో ఎవరిని ఎన్నుకున్నారో ఆ ప్రజా తీర్పును గౌరవించకుండా అధికార పార్టీ స్థానిక ప్రజాప్రతినిధులపై ఒత్తిళ్లు, వేధింపులకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. స్థానిక సంస్థల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలని, ఎన్నికైన సర్పంచులు స్వేచ్ఛగా ప్రజలకు సేవ చేసే వాతావరణాన్ని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి ప్రజలను మోసం చేసిందని కమల్ రాజు విమర్శించారు. భట్టి విక్రమార్క గుడిలో బాండ్ పేపర్ రాసి ఇచ్చిన హామీలను ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయకుండా కాలయాపన చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ తగ్గిపోయిందని, రాష్ట్రంలో బీఆర్ ఎస్ పట్ల ప్రజల్లో మళ్లీ విశ్వాసం పెరుగుతోందని కమల్ రాజు అన్నారు. "కాంగ్రెస్ పార్టీకి కాలం చెల్లింది. రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమే" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని, ప్రస్తుత ప్రభుత్వ పనితీరుతో పోల్చుకుంటున్నారని అన్నారు. ప్రజా సమస్యలపై బీఆర్ ఎస్ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు."ఇది అధికారులకు, పోలీసులకు మేమిస్తున్న రెఫరెండం. ప్రజల సమస్యలపై వెంటనే స్పందిస్తారా? లేక అధికార పార్టీ ఒత్తిళ్లకు తలొగ్గుతారా? అనేది తేల్చుకోవాలి. ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తే బీఆర్ ఎస్ శ్రేణులు ప్రజలతో కలిసి ఉద్యమ బాట పడతాయి" అని కమల్ రాజు హెచ్చరించారు. బోనకల్ మండలంలో అక్రమాలు, మట్టి దందా, రాజకీయ వేధింపులు, దౌర్జన్యాలను వెంటనే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం, అధికారులు స్పందించకపోతే త్వరలోనే ఉద్యమ కార్యాచరణను ప్రకటించి ప్రజల తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలను, పోరాటాల ను ఉధృతం చేస్తామని లింగాల కమల్ రాజు హెచ్చరించారు.

# 28వ డివిజన్‌లో గ్రామసభ – ఓటర్లకు అవగాహన కల్పించిన మాజీ కార్పొరేటర్ గజ్జల లక్ష్మీవెంకన్న



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్‌లో గురువారం గ్రామసభను నిర్వహించారు.మాజీ కార్పొరేటర్ గజ్జల లక్ష్మీవెంకన్న ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా సర్ లో భాగంగా ఎనిమిలీస్ లిస్ట్‌లో పేరు వచ్చిన ఓటర్లకు త్వరగా నోటీసులు జారీ చేసి, సమర్పించాల్సిన పత్రాల వివరాలను గజ్జల లక్ష్మీవెంకన్న దగ్గరుండి వివరించారు. ఓటర్లకు తగిన సూచనలు, సలహాలు అందించారు.ఈ కార్యక్రమంలో 28వ డివిజన్‌కు చెందిన బిఎల్ఓలు, బిఎల్ఏలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో అల్పాహారం కార్యక్రమం

- ఆనందంలో పిల్లలు



**వేంసూరు ఆగస్టు 27 ప్రజాజ్యోతి** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం పాఠశాలలో పిల్లలకు అల్పాహార కార్యక్రమం నిజంగా ఇది చాలా గొప్ప కార్యక్రమని పలువురు నేతలు ప్రశంసలు ఇస్తున్నారు ప్రభుత్వం వారు ఎన్నో కార్యక్రమాలు చేపట్టినా కానీ ఇటువంటి కార్యక్రమాలు ఎవరు పెట్టలేని కార్యక్రమం అంటూ ప్రజల్లో చాలా ఆనందంగా ఉన్నారు మరి ముఖ్యంగా చిన్నపిల్లలు స్కూల్లో కెళ్ళి పొద్దున పూట అల్పాహారం తింటూ చాలా ఆనందంగా ఉన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే పిల్లల తల్లిదండ్రులు కూలికి పోయే వారే ఎక్కువగా ఉన్నారు వారు పనికి వెళ్లే బిజీలో పిల్లలకు భోజనం పెట్టే విషయంలో టిఫిన్ ఏర్పాటు చేసిన విషయంలో ఎటువంటి ఇబ్బందులు ఎదురు కాకుండా ఉండేదుకు గొప్ప ఆలోచన చేసి ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఒక్కొక్కసారి పిల్లలు టిఫిన్ కూడా చేయకుండా స్కూలుకు రావడం కూడా కొన్ని ఏరియా లో జరుగుతుంది అంతేకాక ఈ అల్పాహారం మంచిగా ఉండటం మరియు క్యాలిటితో చేయటం ద్వారా పిల్లలు మరియు తల్లిదండ్రులు కూడా ప్రశంసలు కురిపిస్తున్నారు కొన్ని స్కూల్ లో తల్లి దండ్రులు రాజకీయ నాయకులు సర్పంచ్ లు వార్డ్ మెంబెర్స్ కూడా వీటిని చూసి నిజంగా ఇది చాలా గొప్ప కార్యక్రమం అని కొనియాడారు . ఇలాంటి మంచి కార్యక్రమాలు ఎన్నో రావాలని మండలం ప్రజలు కోరుకుంటున్నారు

## గుంటూరు మస్తాన్ కు పరామర్శ

- పరామర్శించిన మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు



**బోనకల్, ఆగస్టు 27 (ప్రజా జ్యోతి):** ఇటీవల గుండెకు శస్త్ర చికిత్స చేయించుకున్న షేక్ గుంటూరు మస్తాన్ ను గురువారం ఖమ్మం మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం గుంటూరు మస్తాన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో బోనకల్ మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, మాజీ సహకార సంఘం అధ్యక్షులు గుండపునేని సుధాకర్ రావు, మోదుగుల నరసింహారావు, బిఆర్ఎస్ నాయకులు ఇటుకల శ్రీనివాసరావు, కాకాని శ్రీనివాసరావు, పారా ప్రసాదు, గద్దల వెంకటేశ్వర్లు, ఎంగల కనకయ్య, కొనకంచి నాగరాజు, షేక్ మీరా సాహెబ్, జరపలా శివకృష్ణ, తేళ్లూరి రమేష్, అంతోటి శ్రీను, ఒరుగు నరసింహారావు, ఆదినారాయణ, మల్లెల వేలాద్రి, వారితోపాటు కుటుంబ సభ్యులు ఉన్నారు.

# నేడు భీమవరం పంచాయతీ ఆఫీస్ ప్రారంభోత్సవం

- రానున్న సత్తుపల్లి శాసన సభ్యులు మట్టా రాగమయి



**వేంసూరు ఆగస్టు 27 ప్రజాజ్యోతి** భీమవరం గ్రామంలోనేడు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి గారిచే గ్రామపంచాయతీ ఆఫీసును ప్రారంభోత్సవం చేయబడునుంది ఉదయం 9 గంటలకు భీమవరం సత్తుపల్లి శాసన సభ్యురాలు రాగమయి వచ్చుచున్నారు కావున వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు కమిటీ మెంబర్స్, కార్యకర్తలు, అభిమానులు, సర్పంచులు, ఉపసర్పంచ్లు, వార్డు మెంబర్స్, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, అభిమానులు పాల్గొన గలరని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలనీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి కోరారు

## నాయకన్ గూడెం లో ప్రభుత్వ భూములను కాపాడండి

- తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన సిపిఎం నాయకులు



**పాలేరు ఆర్.సీ ఆగస్టు27 ప్రజా జ్యోతి** కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూములను, ప్రభుత్వ కుంటలను, ఆక్రమించుకున్నారని, రెవిన్యూ అధికారులు తక్షణమే ప్రభుత్వ భూములను సర్వే చేసి ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి కర్ణబాబు, సిపిఎం నాయకులు గురువారం తహసిల్దార్ సైదులు కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గడ్డం మురళి, సింగం సోమయ్య, సింగం కృష్ణం రాజు, ఎస్ కె ఖాసీ, తదితరులు పాల్గొన్నారు.

## కాకరవాయి గ్రామం లో వెలుగులు..

- పాలకవర్గం సొంత నిధులతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు.



**తిరుమలయపాలెం, ప్రజా జ్యోతి, ఆగస్టు 26:** కాకరవాయి గ్రామంలో ప్రధాన కూడళ్లను సుందరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో గ్రామ పాలకవర్గం సొంత నిధులతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తోంది. గ్రామ సర్పంచ్ గూడూరు ఉపేందర్ ప్రధాన ఏర్పాట్లు చేస్తూ, గ్రామంలోని ముఖ్యమైన కూడళ్లలో విద్యుత్ దీపాల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు.ఇప్పటికే ఐలమ్మ సెంటర్, అంబేద్కర్ సెంటర్, ముత్యాలమ్మ సెంటర్లలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు. దీంతో రాత్రి వేళల్లో ప్రధాన కూడళ్లు వెలుగులతో కళకళలాడుతున్నాయి. గ్రామానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా లైటింగ్ ఏర్పాటు చేయడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మరో మూడు ప్రధాన సెంటర్లలో కూడా త్వరలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. గ్రామ అభివృద్ధిలో భాగంగా పాలకవర్గం సొంత నిధులతో చేపడుతున్న ఈ కార్యక్రమంపై గ్రామస్థులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు పాలకవర్గం చేస్తున్న కృషిని పలువురు ప్రశంసిస్తున్నారు.

# ప్రమాదకరంగా మారిన మాదారం పెద్ద చెరువు అలుగు బ్రిడ్జి, కట్ట, తక్షణమే మరమ్మతులు చేపట్టాలి

- సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ డిమాండ్



**కారేపల్లి, ఆగస్టు 27, ప్రజాజ్యోతి:** సింగరేణి మండలం, మాదారం గ్రామపంచాయతీ, గుంపెల్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని మాదారం పెద్ద చెరువు అలుగు బ్రిడ్జి తీవ్రంగా దెబ్బతిని అత్యంత ప్రమాదకరంగా మారింది. దీనితో పాటు చెరువు కట్టపై రోడ్డు కూడా పాడైపోవడంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో దెబ్బతిన్న అలుగు బ్రిడ్జి, కట్టపై రోడ్లను సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ మండల కమిటీ బృందం గురువారం పరిశీలించింది. ఈ పరిశీలన లో ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి టి. ఝాన్సీ పాల్గొని మాట్లాడుతూ, చెరువు అలుగు బ్రిడ్జి కూలిపోయే స్థితికి చేరుకున్నప్పటికీ, కట్ట రోడ్లు గుంటలు తేలి అధ్వానంగా మారినప్పటికీ సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదకరంగా మారిన అలుగు బ్రిడ్జికి తక్షణమే శాశ్వత ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని, లేదా ప్రత్యామ్నాయంగా కొత్త నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే, చెరువు కట్టపై ప్రయాణికుల రాకపోకల భద్రత కోసం వెంటనే డాంబర్ లేదా సిమెంటు రోడ్డు నిర్మాణం చేపట్టాలని స్పష్టం చేశారు. స్థానిక గ్రామపంచాయతీల సర్పంచులు, స్థానిక ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ తక్షణమే స్పందించి ఈ సమస్యపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. కాలయాపన చేస్తే వర్షాకాలంలో భారీ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ సీనియర్ నాయకులు గూగులోతు తేజ నాయక్, సంయుక్త మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, సహాయ కార్యదర్శి ఎన్.వి. రాకేష్, మండల నాయకులు పులకాని సత్తి రెడ్డి, రావుల నాగేశ్వరరావు, కోయిల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాత బట్టి విక్రమార్క

- సర్పంచ్ వేమిరెడ్డి పరమేశ్వరి





**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** తెలంగాణ ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క అభివృద్ధి ప్రధాతని అభివృద్ధి సంక్షేమం పథకాలతో దేశంలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా నిలబెట్టడానికి నిరంతర భగీరథుడుగా కృషి చేస్తున్నారని రామన్నపాలెం గ్రామ సర్పంచ్ వేమిరెడ్డి పరమేశ్వరి అన్నారు గ్రామంలోని సుమారు పది లక్షల వ్యయంతో జడ్పీ హెచ్ఎస్ హైస్కూల్ ప్రహరీ గోడ నిర్మాణానికి గురువారం ఆమె శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ వేమిరెడ్డి పరమేశ్వరి మాట్లాడుతూ భట్టి విక్రమార్క చొరవతో గ్రామంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలుచేపడుతున్నామని గ్రామంలో రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ వంటి మౌలిక వసతుల మెరుగుపరచడానికి తగిన చర్యలు చేపడుతున్నామని వర్షాకాలంలో ప్రజలు అనారోగ్య బారిన పడకుండా గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని గ్రామాభివృద్ధి లో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ర ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేల్పుల జయరాజు వార్డ్ మెంబర్స్ మడుపల్లి ప్రసాద్ (చక్రి)బొగ్గుల వెంకటేశ్వర రెడ్డి(చిట్టియ్య )సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి బొబ్బిళ్ళపాటి బాబురావు వెన్నపూస చిన సైదా రెడ్డి ఉపాధ్యాయులు దొండపాటి రమేష్ చెడే శ్రీనివాసరావు సెక్రెటరీ గోపీచంద్ యూత్ నాయకులు వేల్పుల శ్రీకాంత్ పంచాయతీ సిబ్బంది బొబ్బిళ్ళ పాటి ఇమ్మానియేల్ బొబ్బిళ్ళ పాటి ప్రసాద్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా మాగి ముఖేష్ మాదిగ

- అభినందించిన ఎమ్మార్పీఎస్ నాయకులు
- మండలంలో సామాజిక హక్కుల పోరాటానికి నిరంతరం శ్రమిస్తా
- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మాగి ముఖేష్ మాదిగ



**బోనకల్, ఆగస్టు 27(ప్రజా జ్యోతి):** బోనకల్ మండల ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షుడిగా చోప్పకట్లపాలెం గ్రామానికి చెందిన మాగి ముఖేష్ మాదిగ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, ఎంఎస్పి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోట హనుమంతరావు మాదిగ అధ్యక్షతన గురువారం నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో నూతన కమిటీని అధికారికంగా ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి జిల్లా ఇన్చార్జ్ కందికట్ల విజయ్ మాదిగ, ఎంఎస్పి మాజీ అధ్యక్షుడు తూరుగంటి అంజయ్య మాదిగ, ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షుడు, మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ కూరపాటి సునీల్ మాదిగ ముఖ్య అతిథులుగా హాజరై నూతన కమిటీ ఎన్నికను పర్యవేక్షించారు. మరో 8 మందితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మాగి ముఖేష్ మాదిగ,అధికార ప్రతినిధిగా మంద వినోద్ మాదిగ, ప్రధాన కార్యదర్శులు మర్రికంటి గంగాధర్ మాదిగ, మధు మాదిగ,ఉపాధ్యక్షులు చిలక రవికుమార్ మాదిగ, పవన్ కుమార్ మాదిగ కోశాధికారి మర్రి కిరణ్ కుమార్ మాదిగ కార్యదర్శులు డేవిడ్ రాజ్ మాదిగ, యంగల నాగరాజ్ మాదిగ, తోటపల్లి సతీష్మాదిగను ఎందుకున్నారు. తనపై నమ్మకంతో మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు, సహకరించిన జిల్లా నాయకులకు నూతన అధ్యక్షుడు మాగి ముఖేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖేష్ మాట్లాడుతూ...మండలంలో మాదిగ సామాజికవర్గ హక్కుల పోరాటానికి, పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ మాజీ రాష్ట్ర కార్యదర్శి చిలక నాగరాజు మాదిగ, ఖమ్మం జిల్లా నాయకులు తాటికొండ వెంకటరత్నం మాదిగ,బోనకల్ మాజీ మండల అధ్యక్షుడు బలవంతపు నరసింహారావు మాదిగ, ఎంఎస్పి సీనియర్ నాయకులు తోటపల్లి చిన్న సైదులు మాదిగ, మర్రి కరణం మాదిగ, ప్రభాకర్ రావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## లింగాల కమల్ రాజు వ్యాఖ్యలు హాస్యాస్పదం

- అధికారం కోల్పోయిన అక్కసుతోనే ఆరోపణలు
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కర్నాటి రామ కోటేశ్వరరావు



**బోనకల్, ఆగస్టు 27 (ప్రజా జ్యోతి):** మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని, అధికారం కోల్పోయిన ఫ్రస్ట్రేషన్ లో ఆయన నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "మట్టి మాఫియాకు మా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రోత్సహిస్తున్నారని చెప్పడం సిగ్గుచేటు. 10 ఏళ్లు మధిర నియోజకవర్గాన్ని, బోనకల్ మండలాన్ని మట్టి, ఇసుక మాఫియాకు అడ్డాగా మార్చింది బిఆర్ఎస్ నాయకులే అన్నారు. బిఆర్ఎస్ హయాంలో జరిగిన అక్రమాలను ఇప్పుడు మా ప్రభుత్వం తవ్వి తీస్తుంటే, భయంతో మా నాయకుడిపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారనీ మండిపడ్డారు. పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తలుగా పని చేస్తున్నారని బెదిరించడం మానుకోవాలన్నారు. నాడు మీరు పోలీస్ స్టేషన్లను బిఆర్ఎస్ ఆఫీసులుగా వాడుకున్నారనీ, నేడు పోలీసులు, అధికారులు చట్ట ప్రకారం, నిష్పక్షపాతంగా పని చేస్తున్నారన్నారు. కాబట్టే మీ అక్రమాలకు అడ్డుకట్ట పడుతోందన్నారు. సర్పంచ్ లను బెదిరిస్తున్నామని అంటున్నావు. ప్రజలు మీ బిఆర్ఎస్ ను నమ్మడం లేదన్నారు. గెలిచిన సర్పంచులు సైతం కెసిఆర్ దోపిడీ పాలనను చూసి, భట్టి నాయకత్వంలోని అభివృద్ధిని చూసి స్వచ్ఛందంగా కాంగ్రెస్ లోకి వస్తున్నారనీ అన్నారు. దాన్ని జీర్ణించుకోలేక దౌర్జన్యం అంటూ డ్రామాలు ఆడుతున్నారనీ మండిపడ్డారు. 6 గ్యారంటీల గురించి మాట్లాడే నైతిక హక్కు టిఆర్ఎస్ కు లేదు. మేము ఇచ్చిన ప్రతి హామీని నిలబెడుతున్నాం అన్నారు. మహాలక్ష్మి , 200 యూనిట్ల ఉచిత కరెంటు, రైతు భరోసా, రుణమాఫీ చేసి చూపించాం. మీరు 10 ఏళ్లు ప్రజలను మోసం చేశారనీ మండిపడ్డారు. రెఫరెండం ఇచ్చేది మీరు కాదు, ప్రజలు. వాళ్లు మీకు 2023లోనే రెఫరెండం ఇచ్చి ఇంట్లో కూర్చోబెట్టారు. మళ్లీ అబద్ధపు ఆరోపణలు చేస్తే, మీ హయాంలో జరిగిన భూ కబ్జాలు, మట్టి దందాల చిట్టాను ఆధారాలతో సహా బయట పెడతాం అన్నారు. బోనకల్ మండలంలో ఉద్యమం చేసేది మీరు కాదు, మీ అరాచకాలపై మేమే ఉద్యమం చేస్తామని సవాలు విసిరారు.

# కొర్లబోడు తండ పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న యువ సర్పంచ్ చిన్నయ్య నాయక్

**రఘునాథపాలెం :ప్రజా జ్యోతి** రఘునాథపాలెం మండలంలోని కొర్లబోడు తండ పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న యువ సర్పంచ్ చిన్నయ్య నాయక్. ఎంతోకాలంగా పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేసి జనాల ప్రశంసలు పొందుతున్నారు.అందులో భాగంగానే గ్రామపంచాయతీకి నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు చేయడం అంగనవాడి పిల్లలకు గత 15 సంవత్సరాలుగా భవనం లేక ఇబ్బంది పడుతున్న పిల్లలను టీచర్ ను చూసి చలించి పోయి. తుమ్మల నాగేశ్వరరావు చొరవతో అంగన్వాడి భవనం నిర్మించడం జరిగింది. అదేవిధంగా ఎన్నో సంవత్సరాలుగా కొర్లబోడు తండా స్కూల్ ప్రధానోపాధ్యాయులు కాంపౌండ్ వాల్ కావాలని వేడుకున్న పట్టించుకునే నాధుడే లేడు. అలాంటిది సర్పంచ్ దృష్టికి రాగానే వెంటనే మంజూరు జయించి నిర్మాణం చేపట్టడం జరిగింది. అదేవిధంగా గ్రామంలోని అన్ని అంతర్గత సిసి రోడ్లు నిర్మించడం జరిగింది. అందులో భాగంగానే డొంక






రోడ్లకు రీసెంట్గా 40 లక్షల సీర్ ర్ గ్రంటు నుండి విడుదల చేయించడం జరిగింది. తనపై ఉంచిన నమ్మకంతో గ్రామ ప్రజలు నన్ను గెలిపించిన నాపై నమ్మకం ఉంచిన గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకుపోతా యువ సర్పంచ్ చిన్నయ్య నాయక్.





## భక్తి, సంప్రదాయం, ఐక్యత కలయికే ముత్యాలమ్మ బోనాల పండుగ

- భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించిన ప్రజలు...
- గ్రామ సర్పంచ్ బండి సతీష్ ఆధ్వర్యంలో వైభవంగా వేడుకలు...





**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** అరేంపుల గ్రామంలో ముత్యాలమ్మ అమ్మవారి బోనాల వేడుకలు గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బండి సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మహిళలు ముత్యాలమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామానికి సుఖశాంతులు, సిరిసంపదలు, పాడిపంటలు సమృద్ధిగా కలగాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు చేశారు. బోనాల సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. సర్పంచ్ బండి సతీష్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఐక్యతకు, ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా ముత్యాలమ్మ బోనాలను ప్రతి ఏడాది ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో వేడుకలు విజయవంతంగా సాగడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువత, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి. శ్రీనివాసరెడ్డి



**పాలేరు ఆర్. సీ ఆగస్టు27 ప్రజా జ్యోతి** కూసుమంచి మండల కేంద్రం నకు చెందిన మాజీ కో ఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అహమ్మద్ అలీ కుమారుడు అర్షద్ అలీ ఆదివారం వివాహం జరగగా గురువారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అహ్మద్ అలీ నివాసానికి సందర్శించి నూతన వధూవరులకు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అహ్మద్ అలీ కుటుంబ సభ్యులు రంజాన్ అలీ. సాదిక్ అలీ, మీర్జా, అకీబు, అఫ్రోజ్ అలీ ,సర్పంచ్ కృష్ణవేణి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.